# ఝండా ఊంఛా రహే హమారా!

-చిరమన వెంకట రమణయ్య



ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతజాతి యావత్తు ఆ వేడుకలను ఘనంగా జరుపుకుంటోంది. దేశం నలుమూలలా ప్రజలలో దేశభక్తి వెల్లివిరుస్తోంది. నగరాలలో, పట్టణాలలో, పల్లెల్లో ఎక్కడ చూసినా స్వాతంత్ర వేడుకల తాలూకు ఉత్సాహ వాతావరణం నెలకొని ఉంది. ఆ వేడుకలలో పాలుపంచుకునే గ్రామాలలో మాణిక్యాపురం కూడా ఒకటి.

మాణిక్యాపురం గ్రామంలో కూడా ఆ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. స్వాతంత్ర దినోత్సవం నాడు గ్రామ పాఠశాల ఆవరణం పతాకావిష్కరణకు సిద్ధమైంది. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర. అతనికి ప్రతి జెండా పండుగనాడు తండ్రి మాణిక్యారావుగారు జ్ఞాపకానికి వచ్చేవారు.

మాణిక్యారావు గురించి ఆ గ్రామస్థులంతా ఎంతో గొప్పగా చెప్పుకొనేవారు. ఆయన గాంధీజీ పిలుపు విని ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. కృష్ణపట్నం రేవు వరకు నడిచి వెళ్ళి ఉప్పు తయారుచేశారు. వందలాదిమంది అనుచరులు వారి వెనుక నడిచారు. ఆ ప్రాంతంలోని బ్రిటిష్ అధికారి లార్డు శామ్యూల్ ఉద్యమకారులను వెంబడించి హింసాకాండ జరుపబోయాడు. ఆ సంగతి తెలుసుకున్న మాణిక్యారావు వెనుదిరిగి ప్రజలను దాటుకొని వెళ్ళి శామ్యూల్ ముందు ప్రత్యక్షమయ్యాడు.


"శామ్యూల్! సైన్యాన్ని ముందుకు తోలి వెనుక నిలబడడం మీజాతి 'లక్షణం. నాయకుడు ముందుండి ఉద్యమాన్ని నడిపించడం మా గొప్పదనం. నీవు నా ప్రజలపై దమనకాండ జరపాలంటే నా శవం మీద నడిచి వెళ్ళాలి తెలుసా!" అని గర్జించారు. "వందే మాతరం" అంటూ నినాదం చేశారు. ఎత్తిన ఆ చేతిపై ఆంగ్లేయుడి లాఠీ విరిగింది. అంతే రెచ్చిపోయిన ప్రజల ఆగ్రహానికి చెల్లాచెదురైన ఆంగ్లసైనికులు మళ్ళీ వారం రోజులదాకా ఆ చుట్టుపక్కల కనబడలేదు.

ఆ ప్రాంతంలో పర్యటించిన గాంధీగారు మాణిక్యారావు గురించి విని వారిని కలుసుకుని, భుజంపై చేయివేసి "మీవంటి సేవకులను స్వతంత్ర భారతం తప్పక గుర్తిస్తుంది'' అన్నారు. మాణిక్యారావు ఆనంద భాష్పాలతో "మహాత్మా! కారణ జన్ములైన తమ దర్శన భాగ్యంతో నా జన్మ తరించింది. తమ చేతి స్పర్శ వల్ల నా శరీరం పునీతమైంది తండ్రీ! ఇంతకు మించిన గుర్తింపు ఇంకేమున్నది'' అన్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఆంగ్లేయులు దేశాన్ని విడిచి వెళ్ళిపోతున్నారు. ఆ

## మషాలా చిత్రం

'ఎదురులేని మనిషి' చిత్రం డిసెపాయింట్ చేసినా బావనచ్చాడు చిత్రంలో 'నాగార్జున' చాలా గ్లామరస్‌గా కనిపించాడు ముఖ్యంగా హీరోయిన్లు సిమ్రాన్, రీమాసేన్‌లు పోటీ పడి నటించారు. యూత్‌ని ముఖ్యంగా మహిళా ప్రేక్షకుల్ని విశేషంగా ఆకర్షించే ఈ చిత్రంలో మసాలా కూడా బాగా దట్టించారు.



ప్రాంతంలోని బ్రిటిష్ అధికారి మాణిక్యారావుని పిలిచి వారిచేతిలో ఒక సర్టిఫికేట్ ఉంచి "మాణిక్యారావ్! మీ ఆత్మగౌరవానికి మేము ఆశ్చర్యపోయాము. ఈ అవార్డు స్వీకరించండి. దీనివల్ల ముందు ముందు ప్రభుత్వం మీకెన్నో సౌకర్యాలు కల్పిస్తుంది." అన్నాడు. మాణిక్యారావు పట్టరాని ఆగ్రహంతో "నీ వంటవాడికి, నీ బట్టలు ఉతికివాడికి, నీ బిడ్డల సేవలు చేసిన వాడికి ఇవ్వను పోగా మూలబడిన ఈ కాగితాన్ని ఏంచేయాలో తెలియక నా మొహాన కొడుతున్నావు. నా దృష్టిలో ఈ అవార్డులు చిత్తు కాగితాలు మాత్రమే" అని పరపరా చించి అతని ముఖాన విసిరికొట్టి వెనుదిరిగాడు. "ఎంత పొగరు" అన్నాడా అధికారి. మాణిక్యారావు ఒక్క క్షణం ఆగి అతని వైపు తిరిగి "ఇది పొగరు కాదు శామ్యూల్! పౌరుషం! భారతీయులకు నిజంగా పొగరనేదే ఉండివుంటే ఒక్క తెల్లవాడు కూడా ఈ గడ్డదాటి సజీవంగా వెళ్ళగలిగేవాడు కాడని తెలుసుకో" అని మాటలతోనే బుద్ధి చెప్పి గడ్డి పెట్టాడు.

1948 జనవరి 30న గాంధీగారు హత్యగావించబడ్డారు. ఆ వార్త విని మాణిక్యారావు కుమిలిపోయారు. క్రమంగా వారి ఆరోగ్యం క్షీణించింది. తిరిగి కోలుకోలేక పోయారు. అలా నాలుగైదు సంవత్సరాలకి పక్షవాతం సోకి ఒక వైపు కాలు, చేయి పడిపోయాయి. ఐదేళ్ళ తర్వాత ఒకరోజు వారికి చివరి ఘడియలు సమీపించాయి.

తన ముగ్గురు కొడుకులను దగ్గరకు పిలిచి "బాబూ నేను మీకందరికీ ద్రోహం చేశాను. మీ తాతగారి ఆస్తిపాస్తులను ఆయన వారసులైన మీ అనుమతి లేకుండానే దేశం కోసం త్యాగం చేశాను. నన్ను మన్నించండి" అన్నారు. "అవేం మాటలు నాన్నగారూ! మాణిక్యారావు బిడ్డలుగా పదిమందిలో గర్వంగా తలెత్తుకొని తిరుగుతున్నాం. మా సంపద దేశం కోసం సద్వినియోగమైనందుకు మాకెంతో ఆనందంగా ఉంది." అన్నారు.

మాటలు తడబడుతున్నాయి. కనుగుడ్లు తేలిపోతూ ఉన్నాయి. తాను గాంధీగారితో తీసుకున్న ఫోటోను తెమ్మని కోరాడు. దానిని తనివితీరా చూసుకున్నాడు. ఆంగ్లేయుడి లాఠీ దెబ్బవల్ల కుడిచేతి మణికట్టు మీద ఏర్పడిన గాయం తాలూకు మచ్చను ముద్దుపెట్టుకున్నారు. కోడళ్ళను తనకు ఇష్టమైన 'రఘుపతి రాఘవ రాజారాం' పాటను పాడమన్నారు. వారలా పాడుతుండగానే "హేరామ్!" అని కన్ను మూశారు.

అంత్యక్రియల సందర్భంలో ముగ్గురు కొడుకులు పాడిని మూడు వైపుల పట్టుకోగా గ్రామ పెద్ద ధర్మయ్య తాను ఆయన పెద్ద కొడుకులాంటి వాడినని చెప్పి నాలుగోపక్క కొయ్యను భుజానికెత్తుకొని కాటిదాకా మోశాడు. మాణిక్యారావు మరణం తర్వాత ఆ గ్రామానికి మాణిక్యాపురం అని పేరు పెట్టారు.

ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం నాడు గ్రామ పెద్ద ధర్మయ్య మాణిక్యారావు చిత్రపటాన్ని పుష్ప మాలలతో అలంకరించి ఊరేగింపు జరిపేవారు. పాఠశాలలో పతాకావిష్కరణకు కార్యక్రమం కూడా ధర్మయ్య చేతుల మీదుగానే జరిగేది. కొంతకాలానికి ధర్మయ్య కాలధర్మం చేశారు. వారికి సంతానం లేదు.

కొత్త తరం ముందుకు వస్తున్నది. అయితే వారు స్వరాజ్య సమర సారధులైన అమర వీరుల కలలకు ప్రతిరూపాలు మాత్రం కారు.

గ్రామ పరిస్థితులు బాగా మారిపోయాయి. ఊరు రెండు వర్గాలుగా చీలిపోయింది. ఇటీవలి ఎన్నికల్లో సర్పంచ్‌గా నెగ్గిన రంగారావు, ఓడిపోయిన సుబ్బారాయుడు ఆ వర్గాలకు నాయకులు.

రవీంద్ర జెండావందన మహోత్సవానికి ఇరు వర్గాల నాయకులను ఆహ్వానించాడు. అయితే పతాకావిష్కరణ నేను జరపాలంటే నేను జరపాలని వారిద్దరూ వాదులాడుతున్నారు. ఇద్దరి తరపున వారి వారి అనుచరులు ఘర్షణకు తలపడ్డారు. క్షణంలో పాఠశాల ఆవరణం రణరంగంగా మారిపోయింది.

అమరవీరుడు మాణిక్యారావు రక్తం పంచుకొని పుట్టి ఆ మహనీయుని దేశభక్తికి జీర్ణించుకున్న రవీంద్ర మనసు గాయపడింది. తాను ఉద్యోగంలో ఉండగా దేశభక్తి ఏ కోశానా లేని వారిచే పతాకావిష్కరణ జరిపించవలసిరావడం బాధగా తోచింది. భారతభూమి గౌరవం కాపాడాలని, జెండా పరువు నిలబెట్టాలని అనుకున్నాడు. ఒక నిర్ణయానికి వచ్చాడు. గబగబా వెళ్ళి జెండా తాడు లాగి పతాకాన్ని ఆవిష్కరింపజేశాడు. మువ్వన్నెల జెండా పూల వాన కురిపిస్తూ గాలిలో రెపరెపలాడింది.

ఊహించని ఈ చర్యకు అక్కడి వారందరూ నిశ్చేష్టులై నిలబడిపోయారు. రవీంద్రకు 'హైపర్‌టెన్షన్' అనే వ్యాధి ఉన్నది. మితిమీరిన సంతోషాన్ని గానీ మిక్కిలి దుఃఖాన్ని గానీ ఆయన తట్టుకోలేడని, అటువంటి పరిస్థితులకు దూరంగా ఉండాలని డాక్టర్లు సూచించి ఉన్నారు.

ఉద్వేగంతో జెండా ఎగురవేసి భావప్రేరణతో "ఝుండా ఊంచా రహే హమారా"! అని సెల్యూట్ చేసి ఆ ఆవేశాన్ని తట్టుకోలేక గుండె ఆగి అక్కడే కుప్పకూలిపోయాడు. రవీంద్ర భౌతికకాయంపై జెండా రెపరెపల నీడ కదలాడసాగింది. ❋

## ఇంట్రెస్ట్

హీరో కమల్‌హాసన్‌కి ఓ వింత అలవాటుంది. తను హీరోయిన్‌గా బుక్ చేసుకున్న ప్రతివటినీ గాఢంగా ముద్దు పెట్టుకోవాలి. అదీ తెలుగు ముద్దు కాదు ఇంగ్లీషు ముద్దు. అయితే చాలామంది నటీమణులు 'ముద్దు'కు ముచ్చట పడ్డారు మొదట్లో. అయితే కమల్‌కి వయసు మీరడం వల్లనో ఏమో..... ఇప్పుడు రొమేన్సు ఎంతయినా చేయండి గాని ముద్దు వద్దంటున్నారు. నిజమే మరి.... ఆ ఇంట్రెస్ట్ వుంటే తమిళ తెలుగు సినిమాలు మానేసి ఇంగ్లీషు సినిమాల్లోనే చేయచ్చుగా!

